క్లుప్తంగా

సత్తుపల్లి మార్కెట్ చైర్మన్‌గా ఆనంద్‌బాబు


ఆనంద్‌బాబు

సత్తుపల్లి: సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా దోమ ఆనంద్‌బాబును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయనతో పాటు పాలకవర్గాన్ని నియమిస్తూ గురువారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. వేంసూరు మండలానికి చెందిన గొర్ల వెంకటస్వామిరెడ్డి వైస్ చైర్మన్, డైరెక్టర్లుగా తడికమళ్ల అంజయ్య, వినుకొండ కృష్ణ, మెల్లా రామకృష్ణ, మద్దూరి అక్బర్, చిలుకూరి జగన్నాధరావు, మేడూరి చిట్టెమ్మ, రావి సత్యనారాయణ, మన్నెని నాగేశ్వరరావు, దాసరి రామకృష్ణారెడ్డి, పొందూరి లక్ష్మి, గురిమెట్ల నాగలక్ష్మి, నడిపల్లి శ్రీనివాసరావును నియమించారు. ఆనంద్‌బాబు నియామకం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్‌కు ఆనంద్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్‌అండ్‌బీ ఈఈగా ధానేశ్వర్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఆర్‌అండ్‌బీ ఈఈగా జి.ధానేశ్వర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈఈగా పని చేస్తున్న ఎంబీ హేమంత ఐదోన్నతిపై ఖమ్మం ఎస్‌ఈగా బదిలీ అయ్యారు. మహబూబాబాద్ ఈఈగా పని చేస్తున్న ధానేశ్వర్ సత్తుపల్లికి బదిలీపై వచ్చారు. ఆయన గతంలో సత్తుపల్లి డీఈఈగాను, ఖమ్మం నేషనల్ హైవే డీఈఈగాను పని చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ హేమంతకు ఆత్మీయ వీడ్కోలు, ధానేశ్వర్‌కు స్వాగతం పలికారు. నేషనల్ హైవే ఈఈ యుగంధర్, డీఈఈ ఎస్.సూరిబాబు, జేఈఈలు నాగేశ్వరరావు, ప్రకాష్, రవీంద్ర, రాజేష్, కాంట్రాక్టర్లు బి.సత్యనారాయణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బి.రామారావు, చలసాని వెంకటేశ్వరరావు, కిసాన్ శ్రీను, చల్లగుళ్ల శ్రీను అభినందనలు తెలిపారు.

సన్నాహక సమావేశం

ముదిగొండ: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ముదిగొండ ఆధ్వర్యంలో నిర్వహించే మండలస్థాయి క్రీడా పోటీల 2024–25 సంబంధించిన సన్నాహక సమావేశం ముదిగొండ జెడ్పీహెచ్‌ఎస్, బాణాపురంలో మండల విద్యాశాఖాధికారి అధ్యక్షతన జరిగింది. మండలంలోని హెచ్‌ఎం, ఫిజికల్ డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ ఏడాది ఎస్‌జీఎఫ్ ముదిగొండ మండలస్థాయి క్రీడలు స్థానిక బాణాపురం పాఠశాలలో నిర్వహించాలని నిర్ణయించారు. అండర్ 14, 17 విభాగాల్లో బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో వాలీబాల్ క్రీడలను నిర్వహించనున్నారు. ఆగస్టు చివరివారంలో క్రీడా పోటీలకు కన్వీనర్‌గా వెంకట్రామిరెడ్డి ఆర్గనైజింగ్‌గా వ్యవహరిస్తున్నట్లు ఎంఈఓ రామారావు తెలిపారు.

ఈఓకు సన్మానం

తల్లాడ: తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ నూతన ఈఓగా బాధ్యతలు చేపట్టిన సి.హెచ్.కృష్ణారావును గురువారం తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ వీడీసీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. తల్లాడ గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దగ్గుల భద్రారెడ్డి, దగ్గుల రాము, పంచాయతీ సిబ్బంది వెల్లాల, చాంద్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన

మధిరరూరల్: దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురు ప్రవీణ్‌రాజ్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం పారా మెడికల్ సిబ్బందితో కలిసి దెందుకూరు హైస్కూల్ విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య పర్యవేక్షణలో దోమల వల్ల కలిగే వ్యాధులు, దోమల లార్వాల మొక్కలను చూపించి వాటి వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గోవింద్, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలి

ముదిగొండ: గ్రామస్థాయి కమిటీలు త్వరితగతిన పూర్తి చేసి సమాశాలు నిర్వహించాలని ఎంఆర్‌పీఎస్ మండల ఇన్‌చార్జ్‌లు నూకల నాగేశ్వరరావు మాదిగ, భద్రం మాదిగ అన్నారు. గురువారం ముదిగొండలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాగరాజు, రాము, కిరణ్, నాగేంద్రబాబు, జాని, శ్రీను, రవి, కరుణాకర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రహదారిపై గుంతలు పూడ్చిన యూత్ సభ్యులు

చింతకాని: మండల పరిధిలోని రామాపురం బస్టాండ్ వద్ద చింతకాని–వెంకటాయపాలెం ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను గ్రామానికి చెందిన యూత్ సభ్యులు గురువారం పూడ్చి వేశారు. మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణం కోసం రహదారిపై తవ్వటంతో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీనిని గమనించిన గ్రామ యూత్ సభ్యులు గుంతల్లో కంకర, మట్టిని నింపి పూడ్చి వేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అబ్బూరి మహేష్, దొబ్బల జగదీష్, మామిళ్లపల్లి రాజేష్, పుట్టబంతి సుధర్సన్, కొత్తరెడ్డి మురళి, దర్శనపు నాగేశ్వరరావు, పాలకుర్తి సుధర్సన్, సింగారపు కోటి, సురేష్, చలమల నరేష్, సామల అఖిల్, దొబ్బల వెంకటేశ్వర్లు, ఉపేందర్, గోవిందర్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో విద్యుత్ వెలుగులు

- 34 ఏళ్లుగా రేకుల షెడ్డులో కొనసాగుతున్న కార్యాలయాలు
- ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు
- భట్టి చొరవతో నిధులు మంజూరు
- తొలగనున్న ఉద్యోగుల ఇక్కట్లు


రేకుల షెడ్డులో కొనసాగుతున్న మధిర సబ్ డివిజన్ కార్యాలయం

మధిర: విద్యుత్ శాఖ మధిర సబ్ డివిజన్ కార్యాలయ భవన సముదాయ నిర్మాణానికి తెలంగాణ నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎన్‌పీడీసీఎల్) నుంచి రూ.43 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆ సంస్థ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

34 ఏళ్లుగా రేకుల షెడ్డులోనే..

విద్యుత్‌శాఖ మధిర సబ్ డివిజన్ కార్యాలయం గత 34 సంవత్సరాలుగా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ (ఎన్‌ఎస్పీ) కార్యాలయానికి సంబంధించిన రేకుల షెడ్డులో కొనసాగుతుంది. ఇదే రేకుల షెడ్డులో ఎలక్ట్రికల్ రెవెన్యూ ఆఫీస్ (ఈఆర్‌ఓ) కార్యాలయం కూడా కొనసాగుతుంది. ఈ రేకుల షెడ్డు శిథిలావస్థకు చేరింది. రేకుల షెడ్డుకు ఉన్న రంధ్రాల నుంచి వర్షపు నీటిబొట్లు లోపల పైకప్పు కూడా దెబ్బతినిపోతున్నాయి.

మధిర సబ్ డివిజన్ పరిధిలో రెండు మండలాలు..

మధిర సబ్ డివిజన్ పరిధిలో మధిర, ఎర్రుపాలెం మండలాలు ఉన్నాయి. మొత్తం 9 సబ్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. ఈ రెండు మండలాలకు సంబంధించి మధిర టౌన్, మధిర రూరల్, ఎర్రుపాలెం, మాటూరుల సెక్షన్లు ఉన్నాయి. గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమలకు సంబంధించి మధిర టౌన్ పరిధిలో 16,465 విద్యుత్ కనెక్షన్లు ఉండగా.. రూరల్ పరిధిలో 9,214, ఎర్రుపాలెం సెక్షన్ పరిధిలో 7,905, మాటూరు సెక్షన్ పరిధిలో 77,06 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. మొత్తం సబ్ డివిజన్ పరిధిలో నెలకు రూ. 3.82 కోట్ల రెవెన్యూ డిమాండ్ ఉంది. ఇంత పెద్ద మొత్తం ఆదాయం కలిగిన సబ్ డివిజన్‌కు సొంత కార్యాలయం లేదు.

బిక్కు బిక్కుమంటూ విధులు..

సబ్ డివిజన్‌లో పనిచేసే ఉద్యోగులు షెడ్డు ఎప్పుడు కూలిపోతుందోనని బిక్కు బిక్కుమంటూ విధులు నిర్వహించాల్సి వస్తుంది. ఈ రేకుల షెడ్డులో ఏడీఈ, ఈఆర్‌ఓ కార్యాలయాలు కొనసాగుతుండగా, జలగమూడు సమీపంలో రూరల్, హిందూ శ్మశాన వాటిక సమీపంలో టౌన్ కార్యాలయం కొనసాగుతుంది. ఈ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో నలువైపులా ఉండటంతో విద్యుత్ వినియోగదారులకు తీవ్ర ఇబ్బందిగా ఉంది.

ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు..

నూతన విద్యుత్ కనెక్షన్ల కోసం, గృహజ్యోతి పథకంలో మార్పులు, చేర్పులు, విద్యుత్ బిల్లులు చెల్లించడానికి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వినియోగదారులు ఏ కార్యాలయం ఎక్కడ ఉందో తెలియక ఇబ్బంది పడుతున్నారు. మధిర సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 57,464 సర్వీసులు ఉన్నాయి. 20,179 గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారు. వ్యవసాయ విద్యుత్ డిమాండ్‌పై ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నెలకు రూ. 36.35 లక్షలు ఉంది. ఈ ఇబ్బందులు గుర్తించిన డిప్యూటీ సీఎం, ఆర్థిక ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు విద్యుత్ శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు ఉండడంతో ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.


రేకులకు ఏర్పడిన రంధ్రాలు

భట్టి చొరవతో అన్నీ ఒకేచోట..

ప్రస్తుతం కొనసాగుతున్న, రేకుల షెడ్డుకు ఎదురుగా ఖాళీగా ఉన్న 960 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఈ భవన సముదాయ నిర్మాణానికి కేటాయించారు. మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని మధిర సబ్ డివిజన్ పరిధిలోని సబ్ డివిజన్ కార్యాలయం, ఈఆర్‌ఓ కార్యాలయం, టౌన్, రూరల్ కార్యాలయాలను ఒకే చోట సొంత భవనం నిర్మించేందుకు కృషి చేస్తున్నారు. త్వరితగతిన ఈ భవన సముదాయ నిర్మిస్తే విద్యుత్ వినియోగదారులకు సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి. దీంతో మల్లు భట్టి విక్రమార్కకు, సంస్థ సీఎండీ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డికి ఈ ప్రాంత వినియోగదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

పకడ్బందీగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని 23 వార్డుల్లో వార్డుకు రూ.లక్ష చొప్పున రూ.23 లక్షలకు వార్డుల్లోని అన్ని వీధుల్లో పిచ్చి మొక్కల తొలగింపు, డ్రెయిన్లలో పూడిక తొలగించడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. అదే విధంగా మున్సిపల్ సిబ్బందితో ఇంటింటా చెత్త సేకరణ, పాఠశాలలు, బహిరంగ ప్రదేశాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పనులను నెల రోజుల్లో పూర్తి చేసేలా కార్యాచరణ చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ మందా రవిబాబు తెలిపారు.


సత్తుపల్లిటౌన్: పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్ రవిబాబు

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు..

కల్లూరురూరల్: మండలంలోని గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. గ్రామాల్లో రహదారుల వెంట ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. మురికి గుంటల్లో నిల్వ ఉన్న నీటిని తొలగిస్తూ దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టారు. కల్లూరు ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ సురేష్‌బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ ఉండే విధంగా కృషి చేస్తున్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వెంకటేశ్వర టాకీస్ ఏరియాలో గురువారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు. జ్వర పీడితులకు మందులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ సష్మిత, ఎఎన్‌ఎం దాయమ్మ, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్ కృష్ణకుమారి పాల్గొన్నారు.

తల్లాడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో..

తల్లాడ: తల్లాడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ఏడు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. వరిసాగు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.


మిట్టపల్లిలో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఐ.రత్న మనోహర్, డాక్టర్ శ్రీకాంత్, మహేష్, గోపి, నిమ్మ, సూపర్‌వైజర్లు పుల్లయ్య, భద్రమ్మ, వసంతకుమారి, ఎఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

కల్లూరురూరల్: మండలంలో గురువారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వ నమోదు క్యాంపెన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పాకాల రమేష్, షేక్ చాంద్‌సాహెబ్ మాట్లాడారు. జిల్లా ఎస్టీ ఉపాధ్యాయులను అత్యంత రిలీవ్ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పఠాన్ రహీం, శ్రీనివాసరావు, మోహన్, రమణయ్య, సీతారత్నం, అనూష తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వాలు..

ఎర్రుపాలెం: ప్రాథమిక విద్యను అంగన్‌వాడీ స్కూల్స్ అనుసంధానం సరికాదని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్‌మీరా అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలల్లో సంఘ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, అజయ్ కుమార్, రవికుమార్, రమేష్ బాబు ప్రసాదరాజు, శేఖర్ నాయక్, రమేష్, రాజారావు తదితరులున్నారు.

వైరా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు


వైరాలో రక్తదానం చేస్తున్న నాయకులు

వైరా/ఏన్కూరు/కొణిజర్ల/కారేపల్లి: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పుట్టిన రోజు వేడుకలను గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైరాలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కేక్ కట్ చేయడంతో రక్తదానం చేశారు. అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డితో పాటు కట్ల రంగారావు, దార్న రాజశేఖర్, పాలిరి హరినాథ్, బోళ్ల గంగారావు, పమ్మి అశోక్, రత్నం పాల్గొన్నారు. కాగా, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌కు స్పీకర్ ప్రసాద్‌కుమార్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఇక ఏన్కూరులో కేక్ కట్ చేయడంతో పాటు ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. నాయకులు స్వర్ణ నరేందర్, శెట్టిపల్లి నరేష్, పాశం శ్రీనివాసరావు, భూక్యా లాలు, మేడ ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరావు, లచ్చిరాం నాయక్, స్వర్ణ ప్రభాకర్‌రావు, ఈపూరి పైదులు, నల్లమల శివకుమార్ పాల్గొన్నారు. కొణిజర్లలో నాయకులు కేక్ కట్ చేశాక జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. నాయకులు సూరంపల్లి రామారావు, అమరనేని ప్రసాద్ పాల్గొన్నారు. పెద్దమునగాలలో పరికిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యాన మొక్కలు నాటారు. కారేపల్లిలో అన్నదానం చేయడంతో పాటు పీహెచ్‌సీలో పండ్లు, కేజీబీవీ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. నాయకులు పలువురు పాల్గొన్నారు.

వితరణల వెల్లువ..

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు..

సత్తుపల్లి: మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఎస్పీ పేద విద్యార్థులకు సత్యసాయి శ్రీశంకర సేవా గ్రామీణ వికాససేవా సమితి ఆధ్వర్యంలో నాయుడు మహేష్ ఆర్థిక సహాయంతో నోట్‌పుస్తకాలు, గైడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు వేముల సుధాకర్, కార్యదర్శి మానుకొండ వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, చిట్టెమ్మ, శ్రీరాములు, గద్దెమ్మ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన..

వైరా: లయన్స్ పుతుంబాక ఇంద్రాణి జన్మదినాన్ని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బ్రాహ్మణపల్లి అగ్రహారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, రమేష్, రాంబాబు, నాగేశ్వరరావు, రాజారావు, రాము, కృష్ణమూర్తి, బుచ్చిరామారావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాటిపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో..

వైరారూరల్: మండలంలోని గరికపాడు సుంకి సెకండరీ గ్రేట్ టీచర్‌గా విధులు నిర్వహించి స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పదోన్నతి పొంది రెబ్బవరం జెడ్పీహెచ్‌ఎస్‌కు బదిలీ అయిన ఉపాధ్యాయుడు దొడ్డా వరప్రసాద్ గురువారం తాటిపూడి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రూ.10 వేల విలువ చేసే బాక్స్‌లు, ఇతర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయుడు వరప్రసాద్, మహబూబ్ అలీలను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాటంరాజు, విద్యాకమిటీ చైర్మన్ లక్ష్మీ, నిర్మల, హెచ్‌ఎం విజయకుమారి, ఉపాధ్యాయులు రవి, రోశం, దాస పాల్గొన్నారు.

కల్లూరు ప్రాథమిక పాఠశాలలో..

కల్లూరు: కల్లూరు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ.10 వేల విలువైన నోట్ పుస్తకాలు, పెన్నులు కంపాక్స్ హెచ్‌ఎం పాలిరి పద్మ చేతుల మీదుగా గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి హెచ్‌ఎం వాసిరెడ్డి నాగపద్మ అధ్యక్షత వహించారు. రిటైర్డ్ హెచ్‌ఎం సున్నా కృష్ణయ్య సహకారంతో మారెళ్ల అంజిరెడ్డి, కోటేశ్వరమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డిలు పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరైజర్లు, పఠనా సామగ్రి కొనుగోలు చేసి పాఠశాలకు అందించడం జరిగింది.

చిన్నారులకు పలకలు..

ముదిగొండ: మండలపరిధిలోని న్యూలక్ష్మీపురం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం విద్యార్థులకు పైఇల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలకలు అందించారు. సూర్యాపేట జిల్లా గుడిబండ అధ్యక్షుడు రుద్రొజు శ్రీనివాసాచారి చేతుల మీదుగా అందజేశారు.

విద్యార్థిని చదువుకు..

మధిరరూరల్: ఇల్లూరుపాడు గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని సామినేని లావణ్యకు చేడె శ్రీనివాస్ బృందం ఆర్థిక సహకారం చేసింది. నిరుపేద కుటుంబానికి చెందిన లావణ్య వైజాగ్‌లోని ఒక కళాశాలలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతుంది. ఇంజనీరింగ్ విద్య పూర్తయ్యేంతవరకు ఆర్థిక సహకారం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం రెండవ సంవత్సరంలో భాగంగా గురువారం లావణ్య తల్లికి విద్యార్థిని ఇంటి వద్ద రూ.20 వేలను అందజేశారు.

పల్లె దవాఖానాకు ఫ్రిడ్జ్..

కారేపల్లి: మండల పరిధిలోని విశ్వనాథపల్లి పల్లె దవాఖానాకు దాతలు గురువారం ఫ్రిడ్జ్ వితరణ చేశారు. విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన పబ్బ సాయి–తులిసమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు, కూతుళ్లు రూ.12వేలు విలువైన ఫ్రిడ్జ్‌ను మండల వైద్యాధికారి సురేష్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్ఓ భద్రయ్య, వైద్యులు మహేశ్వరి, ఎఎన్‌ఎం అంజలి, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షుడు మంగీలాల్, దాతలు చిన్నరామయ్య, ప్రభాకర్, ప్రభాకర్, వెంకటప్పారావు, వెంకటేశ్వర్లు, పద్మావతి, సీతమ్మ, లక్ష్మి, రాజమ్మ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


రూరల్ సీఐ లింగయ్య

కల్లూరు: సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సత్తుపల్లి రూరల్ సీఐ ఎంలిఎమ్ లింగయ్య పేర్కొన్నారు. గురువారం కల్లూరు పోలీస్ స్టేషన్‌కు సందర్శించిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు అనేక విధాలుగా మీకు బ్యాంక్ లింకేజ్ పంపించామని ఓటీపీ చెబితే డబ్బులు పడతాయని, బ్యాంకులో రుణమాఫీ వచ్చిందని ఓటీపీ చెప్పండి మీ అకౌంట్‌లో డబ్బులు బదిలీ అవుతాయని పలు రకాలుగా ఫోన్లు చేస్తుంటారన్నారు. ఎవరు ఫోన్ చేసినా ఓటీపీ చెప్పొద్దని మోసపూరితమైన ఫోన్ కాల్స్ వస్తుంటాయని నమ్మొద్దన్నారు. సమస్య ఏమైనా ఉంటే నేరుగా బ్యాంక్‌ను సంప్రదించాలని ప్రజలను కోరారు. సమావేశంలో ఎస్‌ఐ షాకీర్, ఎస్‌ఐలు పుల్లారావు, ఎంటీఆర్‌టీ చారి తదితరులు ఉన్నారు.

కళాశాలకు నూతన భవనం నిర్మించాలి

వైరా: వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిథిలావస్థకు చేరుకున్న భవనాలను తొలగించి కొత్త భవనాలు నిర్మించాలని ఎస్‌ఎఫ్‌ఐ వైరా డివిజన్ కార్యదర్శి కోట ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త భవనం ఏదాడిగా ఎంపికైన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు నిలిచిపోయాయని ప్రభుత్వం స్పందించి తక్షణమే భవన నిర్మాణ పనులు మొదలు పెట్టించాలన్నారు. కార్యక్రమంలో హేమంత్, నవీన్, సాయి, పాషా, రఘు, కృష్ణ పాల్గొన్నారు.

పాఠశాలల్లో 'శిక్షా సప్తాహ్' కార్యక్రమం

సత్తుపల్లిటౌన్/వేంసూరు: సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో, వేంసూరులోని జిల్లా ఉన్నత పాఠశాలలో గురువారం శిక్షాసప్తాహ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సాంస్కృతిక దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించారు. సత్తుపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాలకు చెందిన కీడ ఆవరణ రెడ్డి, హేమమురద్దర్లు ముందు నాయన పులి వచ్చిందని డ్రామాకు ప్రథమ స్థానం గెలుచుకోగా అయాన్ టీమ్ ద్వితీయ బహుమతిని గెలుచుకుంది. కార్యక్రమంలో హెచ్‌ఎం సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు నర్సారెడ్డి, శేషుకుమార్, నర్సింహారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

సాయినాథుడికి ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని తెల్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని సాయిబాబా ఆలయాల్లో గురువారం ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా పూజలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. శ్రీసాయికి కర్పూర హారతులిచ్చి పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. మండలకేంద్రంలోని ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలు గ్రామానికి చెందిన కర్నాటి శ్రీనివాసరెడ్డి - లక్ష్మీనారాయణమ్మ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్

సత్తుపల్లిరూరల్: ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను ప్రజలందరు వ్యతిరేకించాలని తెలంగాణ వ్య.కా.స రాష్ట్ర అధ్యక్షుడు బుర్రి ప్రసాద్, రాష్ట్ర నేత మెదరు సత్యనారాయణలు తెలిపారు. గురువారం అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రధాన కార్యాలయం సీపీఎం అనుబంధ ప్రజా సంఘాలైన వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, మహిళా సంఘం, సీఐటీయూల ఆధ్వర్యంలో బడ్జెట్ పై నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నేతలు మాట్లాడారు. ముందుగా స్థానిక రావి వీరవెంకయ్య భవనం నుంచి రింగ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సీనియర్ నేత పాండు రంగారావు, వడ్లకొండ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, లక్ష్మణ్, రూప్సింగ్, జ్యోతి, కుమారి, రమణ, ప్రకాష్, నాగేష్, కవిత పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం..

పెనుబల్లి: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం వీయంబంజర్‌లో కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు విశల్‌రావు, తిరుపతిరావు, సీఐటీయూ నాయకులు మిద్దెస్వామి, నరసింహారావు, వాసు, శ్రీనివాసరావు ఉన్నారు.

బీజేపీ అభివృద్ధికి కృషి చేయాలి

చింతకాని: బీజేపీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్, పార్టీ మండల అధ్యక్షుడు గోపి, నాయకులు అనంతరెడ్డి, సత్యనారాయణ, నర్సింహారావు, మంగయ్య పాల్గొన్నారు.

బంగారం చైన్ అప్పగింత

సత్తుపల్లిరూరల్: స్టూడియోలో చేజార్చుకున్న బంగారం చైన్ తిరిగి అప్పగించిన ఘటన సత్తుపల్లిలో చోటు చేసుకుంది. సత్తుపల్లి మండలం యాతాలకుంటకు చెందిన దంపతులు వాసం సంధ్య, మీనాకుమార్ గురువారం రూ.1.50 లక్షల విలువైన 16 గ్రాముల బంగారు గొలుసు తాకట్టు పెట్టేందుకు వచ్చారు. మార్గమధ్యలో వెంకట్ స్టూడియోలో ఫోటో దిగేందుకు వెళ్లిన వ్యాపారి హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న గొలుసు జారిపోయింది. దీంతో బాధితులు వెతుకుతుండగా, స్టూడియో నిర్వాహకుడు వెంకట్, ఆయన స్నేహితుడు బచ్చు చిన్న వెంకటేశ్వరరావు, ఎండీ.కమలేకుమార్‌తో కలిసి ఆమెను గుర్తించి గొలుసు అప్పగించగా కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురం క్రాస్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పందిళ్లపల్లికి చెందిన నాగిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. పాలవ్యాపారం చేసే ఆయన పందిళ్లపల్లి నుంచి ఖమ్మం బైక్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నాగిరెడ్డిని ఖమ్మం తరలించారు.

విద్యార్థులకు ఐరన్ మాత్రలు పంపిణీ

ఏన్కూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు. హిమోగ్లోబిన్ శాతం పెరిగేందుకు ఐరన్ మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి లాస్య, హెచ్‌ఎం సైదయ్య, ఎఎన్‌ఎం భారతి, ఆశవర్కర్ అనురాధ పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కరపత్రాలు ఆవిష్కరణ

సత్తుపల్లిరూరల్: ఆగస్ట్ 9న చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను గురువారం సత్తుపల్లిలో టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్నమాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జ్ లంక వెంకటేశ్వర్లు, ఎస్‌ఏపీఎస్ మాదిగ పాల్గొని మాట్లాడారు. వర్గీకరణ ఉద్యమం మొదలై 30 ఏళ్లు పూర్తి అయిందని, వర్గీకరణ కోసం పోరాడుతూ, ఎన్నో ప్రాణత్యాగాలు చేశారన్నారు. ఈ పార్లమెంట్ సమావేశంలోనైనా ఏ, బీ, సీ, డీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. చేయకపోతే బీజేపీ వాళ్లను గ్రామాల్లో తిరగనీయమన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హెచ్ హరీష్ మాదిగ, హెచ్.వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీలో ఉన్నటువంటి 59 ఉపకులాలందరూ ఢిల్లీకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల అధ్యక్షుడు మేకల వెంకటేశ్వర్లు మాదిగ, అబ్బదాసరి నాగరాజు, మెదరు లక్ష్మీనారాయణ, కల్లూరు మండల అధ్యక్షుడు మేల్లూరి జాన్, కిషోర్, జిల్లా నాయకులు దీనకుమార్ మాదిగ పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ఎర్రుపాలెం: మండలపరిషత్ కార్యాలయంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 10గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ దేవరకొండ శిరీష, ఎంపీడీఓ సురేందర్‌నాయక్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలపరిషత్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. శాఖల నివేదికలతో హాజరుకావాలని కోరారు.

'రాయల' ఆశయాలను కొనసాగించాలి


సత్తుపల్లిరూరల్: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

చింతకాని/సత్తుపల్లిరూరల్/తల్లాడ/కల్లూరు: సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్, ప్రజాపంథా, ఐఎఫ్‌టీయూ నాయకులు తెలిపారు. గురువారం ఈమేరకు ఖమ్మంలో ఈ నెల 28న జరిగే చంద్రశేఖర్ సంతాప సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. చింతకానిలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకుడు కోలేటి నాగేశ్వరరావు ఆధ్వర్యాన, సత్తుపల్లిలోని నీలం రామచంద్రయ్య భవనంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యుడు అమర్లపూడి శరత్ ఆధ్వర్యాన, తల్లాడలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యాన, కల్లూరులో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి ఖమ్మంపాటి పుల్లారావు అధ్యక్షతన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సభకు అఖిల ఇండియా కార్యదర్శి ప్రదీప్‌సింగ్ ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రామచంద్రర్, కెచ్చల రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు. చంద్రశేఖర్ విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాల్లో పాల్గొంటూ ప్రజల కోసం పోరాటాలు నిర్వహించారని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్, ప్రజాపంథా, ఐఎఫ్‌టీయూ నాయకులు శ్రీనివాస్, కోటేశ్వరరావు, భాస్కర్, షేక్ లాల్‌మియా, రాఘవ, రాంబాబు, కృష్ణ, విల్సయ్య, వెంకటేశ్వర్లు, దుర్గారి, అదాం, శ్రీను, సురేష్, రాములు, నాగిరెడ్డి, సత్తుపల్లి మండల కార్యదర్శి తాటి రాజు, సమాజ్ సంఘం నాయకులు ఏసు కొండలు, వీరయ్య, వెంకట్రావ్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మధిరకు అరుదైన గౌరవం

మధిర: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అరుదైన గౌరవం మధిరకు దక్కింది. మధిర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే డిప్యూటీ సీఎం పదవితో పాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. గురువారం భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్‌ను రూపొందించి సీఎం రేవంత్‌రెడ్డికి మర్యాదపూర్వకంగా అందజేశారు. ఆ తర్వాత అసెంబ్లీలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,91,159 కోట్లతో కూడిన బడ్జెట్ ప్రతిపాదనలు సభ ఆమోదం కోసం ప్రవేశపెట్టారు.